# నిజమైన ప్రేమని కులమే కాదు ఆ దేవుడు కూడా ఆపలేడు.

"మీకు ప్రయాణం పడిందండోయ్" అంది మా అవిడ నేను ఆఫీసునుండి రాగానే.

"ప్రయాణమా? ఎక్కడికి?" అనడిగాను నేను.

"రుక్మిణి ఉత్తరం రాసింది మిమ్మల్ని వెంటనే రమ్మని. పాప పెళ్ళి విషయమంట" ఉత్తరం తెచ్చిస్తూ అంది. "ఏమిటో సరిగ్గా రాయలేదు."

"పాప పెళ్ళా? దానికేం తొందర ఇప్పుడు?" అన్నాను నేను ఆశ్చర్యంగా.

"చదవండి" అంది మా ఆవిడ తినబోతూ ఉచెందుకన్నట్టు. షర్టు విప్పి హేంగర్‌కి తగిలించి పాంటు, బనీనుతోనే ఫ్యాను కింద కుర్చీలో కూర్చుని ఉత్తరం విప్పాను.

బ్ర॥శ్రీ॥వే॥మూ॥ బావగారికి, రుక్మిణి నమస్కరించి వ్రాయునది—

ఇక్కడ నేను, పిల్లలు భగవంతుడి దయవల్ల క్షేమంగా ఉన్నాము. అక్కడ మీరు, మ॥ల॥స॥ అక్కయ్య కులాసా అనిభావిస్తాము.

నాకిక్కడ ఒక సమస్య వచ్చిపడింది. పాప పెళ్ళి చేసుకుంటా నంటూంది. నాకు సుతరామూ ఇష్టంలేదు. దానికి నేను చెప్ప లేను. మీరు వస్తే మీ మాట వింటుంది. మీ తమ్ముడు ఇరవై రోజులకిందట రాసిన ఉత్తరం తర్వాత మళ్ళీ ఉత్తరం లేదు.

మీరు ఒక్కరోజు సెలవు పెట్టుకుని వస్తే ఇక్కడి విషయాలు సర్దుబాటు చేసి పోవచ్చు. వీలైతే అక్కయ్యగారిని కూడా తీసుకురండి. మిగతా విషయాలు ముఖస్తం.

ఇట్లు
—రుక్మిణి

ఉత్తరం చదివి ఆలోచనలో పడ్డాను. పాప పెళ్ళి చేసుకుంటానంటూందా? ఎవరి నైనా ప్రేమించిందా అక్కడ? కొంపతీసి జరగకూడని దేదైనా....అదే అన్నాను మా ఆవిడతో.

"అలా ఏమీ జరిగినట్టు లేదులెండి. మీరొస్తే మీ మాట వింటుందని రాసిందిగా రుక్మిణి! అంటే పరిస్థితి యింకా చెయ్యి దాటిపోలేదన్న మాట" అంది నా యెదురుగా మరో కుర్చీలో కూర్చుంటూ.

"ఇద్దరం కలిసి వెళ్ళాలంటే రేపు రాత్రికి మీ చెల్లెలూ, మరిదీ వస్తామని రాశారే...." అన్నాను ఆలోచిస్తూ.

"ఇద్దరం కలిసి వెళ్ళడం కుదరదు లెండి, మీరు వెళ్ళిరండి. రేపు శనివారం సెలవు పెడితే ఆదివారం మధ్యాహ్నానికో, సాయంత్రానికో వచ్చెయ్యొచ్చు."

"ఊఁ"

"అయితే ఏమిటి రాత్రి బండికే బయల్దేరుతారా?" అంది కొంతసేపుండి.

"ఇవాళ మరి ఓపికలేదు. పెందలాడే భోంచేసి పడుకుని తెల్లవారు ఝామున వెళ్ళడం మంచిది."

"అయితే ఉండండి. పిండి కలిపి చేగోడీలు చేస్తాను." పట్టుకెళితే పిల్లలు తింటారు" అని లేచింది మా ఆవిడ.

"ఇప్పుడా?" అన్నాను నేను.

"ఏం? ఎంతసేపు గ్యాసు పొయ్యి మీద!" అని కొంగు బిగించి వంటింటి వేపు నడిచింది.

నేను తిరుగుతోన్న సీలింగు ఫ్యాన్ వంకే చూస్తూ ఆలోచిస్తున్నాను.

పాప చురుకైనదే. కాని తొందర పడదు. రుక్మిణికి ఎందుకు ఇష్టం లేదు? అవతల కుర్రాడెవరో మంచివాడు కాడా? మన కులంవాడు కాదా? లేకపోతే నారాయణ మూర్తి లేకుండా అప్పుడే దాని పెళ్ళికి తొందరేమిటనా?

మా తమ్ముడు స్టేట్స్‌వెళ్ళి దాదాపు సంవత్సరం అవుతూంది. ఇంకా రెండు సంవత్సరాలు పోతేగాని తిరిగిరాడు. మూడేళ్ళపాటు హైదరాబాదులో ఒక్కర్తినీ ఏం చేస్తానని రుక్మిణి పిల్లల్ని పెట్టుకుని పల్లెటూళ్ళో మా పాత ఇంట్లో ఉంటూంది. రుక్మిణి పెద్దగా చదువుకోలేదు. పట్నం పద్ధతులూ అంతగా పడవు. పల్లెటూళ్లోనే పుట్టి పెరిగింది. అయినా పెద్ద కుటుంబం. పిల్ల బుద్ధిమంతురాలు కాబట్టి మా నాన్నే ముచ్చటపడి మా నారాయణ మూర్తికిచ్చి చేశాడు- వాడు ఎమ్మెస్సీలో వుండగానే. ఇప్పుడు వాళ్ళకి ముగ్గురు పిల్లలు. పెద్దది పాప, తరవాత వాళ్ళిద్దరూ మగపిల్లలు. అన్నీవున్న మమ్మల్ని పిల్లల విషయంలోమాత్రం యెందుకో దేవుడు చిన్నచూపు చూడడంవల్ల నాకూ, మా ఆవిడకీ మొదటినుంచీ మా తమ్ముడి

## సీతాకోకచిలుక

శిలాఖండం మీద వాలింది సీతాకోకచిలుక
చిత్రమైన ఇంద్రచాప శోభలు విరిసే రెక్కలతో
మెదలకుండా ఇంతసేపు ఏం చేస్తున్నదో!
సుమమనుకొని భ్రమలో మునిగిందో
రాలనే పూలుగా మార్చే మధుర రహస్యం
మౌనంగా ఉపదేశిస్తున్నదో!
రమణీయ మంత్రం అందించే
కమనీయ రూపిణి రసరమ్య రాగిణి!

—అమరేంద్ర

# తెల్లటి రక్తం

కె. గోదావరిశర్మ



పిల్లలంటే వల్లమాలిన ముద్దు అందులోనూ పాప అంటే మరీను.

దానికిప్పుడు పదిహేడు వెళ్ళిపద్దెనిమిది వచ్చింది. అప్పుడే కథానాయకురాలు అయిందన్నమాట! నవ్వుకున్నాను నేను. క్రిందటి ఆగస్టులో నేనే వెళ్ళి విజయవాడ కాలేజీలో బి. ఎ. లో చేర్పించాను. అంతకుముందు హైదరాబాదులో ఇంటర్ ఫస్టు క్లాసులోనే పాసయింది. అంచేత కాలేజీ సీటుకి ఎక్కువ ఇబ్బంది పడక్కర్లేకపోయింది. రోజూ ఇంటి నుంచి ఉదయం బస్సులో వెళ్ళి సాయంకాలం బస్సులో తిరిగి వస్తూందన్న మాట!

"లేవండి. లేచి స్నానంచేస్తే వడ్డిం చేస్తాను"- మా ఆవిడ గది గుమ్మంలోకి వచ్చి చెప్పి వెళ్ళిపోయింది.

రాత్రి ఆ విషయమే ఆలోచిస్తూ నిద్ర పోయాను.

*　　　*　　　*

నేను వెళ్ళేసరికి రుక్మిణీ పిల్లలూ నేనొస్తానని ఎదురు చూస్తున్నారు. మామూలు పలకరింపులూ, స్నానాలూ, పానాలు అయ్యాయి. అంతసేపూ పాప నన్ను తప్పించుకునే తిరుగుతూంది. పలకరిస్తే పూర్వం అంత చనువుగా దగ్గరకి రాలేదు.

తీరుబడిగా ఈజీచైర్లో కూర్చుని విసనకర్రతో విసురుకుంటూ వుండగా భోజనాల గదిగుమ్మం దగ్గర నిలబడి చెప్పడం ప్రారంభించింది రుక్మిణి. పాప నా వెనక గదిలో తలుపవతల నిలబడివుంది. మా మాటలన్నీ జాగ్రత్తగా వింటూందని నాకు తెలుసు. మగపిల్లలు యిద్దరూ యింట్లో లేరు.

"ఇదింత మొండితనంగా తయారవుతుందనుకోలేదు బావగారూ. అది పట్టిన పట్టేగాని మన మాట వినిపించుకోదు. దానిలా వాదించడానికి నేను కాలేజీ చదువులు చదువుకోలేదు...."

నేను నిశ్శబ్దంగా వింటున్నాను అసలు విషయం కోసం ఎదురు చూస్తూ. మళ్ళి రుక్మిణే అంది:

"రోజూ దీన్తో కలిసే బస్సెక్కుతాట్ట. కలిసే వెళ్తార్ట. విజయవాడ స్టేట్ బ్యాంకులో ఉద్యోగం. పిల్లడూ బాగానే ఉంటాడు, మంచివాడే.... కాని కులం గోత్రం మరిచిపోయి పెళ్ళిళ్ళు ఎలా చేసెయ్యగలం? కథల్లో చదివీ, సినిమాలు చూసీ మనమూ అలా మారిపోగలమా? మన ఆచారం, మన పద్ధతీ ఇవన్నీ వదిలేసి ఇంకోళ్ళ ఇంట్లోకి వెళ్ళి ఎలా ఉంటుంది? దానికి ఎంత చెప్పినా తెలియడంలేదు. అమ్మ చదువుకోలేదుకదా, అమ్మకేం తెలుసు. అన్నీ పాతకాలపు భావాలని దాని ఉద్దేశం...." రుక్మిణి ఆగింది.

"మనింటికొచ్చాడా ఆ కుర్రాడు?" సాలోచనగా అడిగాను.

"ఆఁ, వచ్చాడు. వాళ్ళమ్మమ్మా వచ్చింది-ముసిల్ది. రజక కులస్తులు వాళ్ళు. ఆ మధ్య యెప్పుడో ఓ ఏడెనిమిదేళ్ళ కిందట మన దొంగేరు పొంగిందనీ. రేవులోవున్న రజకులు కొందరు కొట్టుకు పోయారనీ అనుకున్నారు చూడండి. అందులో వాళ్ళ అమ్మా, నాన్నా కూడా పోయారుట. ఆ ముసలమ్మే మనవడి కాలేజీ చదువు పూర్తయ్యేదాకా నానా కష్టాలూ పడింది...."

"ఊఁ.... ఆ కుర్రాడు ఏఁవంటాడు?"

"ఏఁవంటాడు! కథల్లో చదవడంలేదూ మనం, ఈ రోజుల్లో కుర్రాళ్ళంతా ఇచ్చే ఉపన్యాసాలు? ఇంకా ఈ కులాలూ మతాలూ ఏవిఁటీ, ఇవన్నీ పోవాలంటాడు. ప్రేమించుకున్న వాళ్ళకి, మీరొప్పుకోవాలిగాని, ఈ కులమూ గోత్రమూ అడ్డొస్తాయా అంటాడు. ఆ మాటలన్నీ వినడానికి బాగానే వుంటాయి. కాని అదెంత అసాధ్యమైన పనో వాళ్ళ గ్రహించ

# వెయ్యేళ్ల తెలుగు పద్యం

అంగజు బారికోర్వక మహాఘము నూరక మోపి నిన్ను జం
పంగ తెగించినట్టి ఘనపాప మదెంతని యెంతు సత్కృపా
రంగ దపాంగ దృష్టి నపరాధము ద్రోసి క్షమింపరావె సా
రంగధరా ! మహోజ్వల కురంగ ధరానన ! మారసుందరా !

—ధర్మవరం కృష్ణమాచార్యులు.

ధర్మవరం వారు దాదాపు అర్థ శత సంఖ్యలో నాటక రచనచేసి, "నాటక కవితా పితామహుడ"నిపించుకున్నారు. కన్నడ నాటకం యిచ్చిన ఉత్తేజంతో తెలుగు నాటకరచన ప్రారంభించి, నాటక సమాజాన్ని స్థాపించి, స్వయంగా "చిత్రనళీయం"లో బాహుకుడుగా, "పాదుకా పట్టాభిషేకం"లో దశరథుడుగా జనప్రియమైన రీతిలో పాత్రపోషణకూడా చేశారు. ఆయా నాటకాల్లో, నాటి స్వాతంత్ర్యోద్యమ భావాల్నీ, స్త్రీ సమానతనీ, వ్యవహారిక భాషాభిమానాన్నీ, ప్రకటించి, రాజకీయంగా, సాంఘికంగా తను "న్యాయవాది"నని (వృత్తి పరంగానే కాక) రుజువు చేసుకున్నారు. మంగళంతో ప్రారంభమై మంగళంతోనే ముగింపు జరగాలన్న నాటక సిద్ధాంతాన్ని అతిక్రమించి మంగళంకంటే విషాదాంతం ప్రేక్షకులమీద గాఢముద్ర వేస్తుందన్న నిర్ణయంతో తన నాటకానికి "విషాద సారంగధర" అన్న పేరు పెట్టి కొత్తదారి తొక్కిన సాహసికుడాయన.

పై పద్యం "విషాద సారంగధర"లో చిత్రాంగి పాత్ర కుద్దేశించినది. పద్యప్రారంభంలోనూ (అంగజుడు) ముగింపులోనూ "మన్మథ" ప్రస్తావన వుంది. "మన్మథ తాపానికి తాళలేక నీమీద తప్పుడు నేరం మోపిన పాపం సామాన్యమైందికాదు. కరుణతో నా తప్పు క్షమించు. సారంగధరా! చంద్రుని వంటి ముఖం కలవాడా, మన్మథుని వంటి రూపం కలవాడా!" అంటోంది. అంటే ఒకవైపు తన నేరం వొప్పుకుంటూనే, ఆ నేరం నేను చెయ్యడానికి కారణం అంతా నా మీదనే మోపతగదు, మన్మథుని వంటి నీ రూపం కూడా కొంత కారణమే" అన్న సూచన నిస్తోంది. చూపుడు వేలితో గురిగా చూపుతూ, "అందుకు కారణం నువ్వేసుమా!" అన్నట్లు ముగింపులో వున్న ఈ సంబోధన కారణంగా ఈ పద్యరచన కవిత్వంలో ఉత్తమ పద్ధతిగా పేర్కొన్న "ధ్వని"అన్న అలంకారంతో వుంది.

—ప్రశాంతి

లేకుండా ఉన్నారు. చూస్తున్నాంకదా, ముందుచూపు లేకుండా కులాంతర వివాహాలు చేసుకుంటున్నవాళ్లని! చేసుకున్న దాకాబాగానే వుంటుంది. అందర్నీ ఎదిరించి పెళ్ళి చేసుకోవడం గొప్ప ఘనకార్యంగానే వుంటుంది. కాని తరువాత తెలుస్తాయి అందులో సాధక బాధకాలన్నీ.... ఎటువేపునుంచీ మాట సాయమూ, సానుభూతీ అందవు. వాళ్ళలో వాళ్ళకి ఆకర్షణ తగ్గిపోయాక ఇక విడిపోవడాలు, విడాకులూ. బతికి ఉన్నన్నాళ్ళూ పశ్చాత్తాప పడడమూను.... ఈలోగా పిల్లలు పుట్టుకొస్తే ఇక చెప్పనే అక్కర్లేదు."

నేనేమీ అనలేదు. ఆలోచిస్తున్నాను.

బయట ఎండ వేడెక్కుతూంది. రైలు ప్రయాణం చేసొచ్చానేమో, స్నానం చేసి వేడి వేడి ఇడ్లీలు తిని ఈజీ చైర్లో కూచునే సరికి కళ్ళు మూతలు పడుతున్నాయి.

ఈ విషయంలో ఇరువక్షాలవాళ్ళూ పట్టుదలగానే ఉన్నట్టు కనిపిస్తూంది. పాపా, ఆ అబ్బాయి ఇదివరకే చర్చించుకునే ఉంటారు— ఇద్దరివీ వేరు వేరు కులాలు కావడంవల్ల పెద్దవాళ్ళు ఏమేం ఆటంకాలు పెడతారో, అప్పుడు వాళ్ళేంచెయ్యాలో ఇద్దరూ ఓ నిర్ణయానికి వచ్చాకే విషయం బయటపెట్టి వుంటారు. ఈ స్థితిలో వాళ్ళకి నచ్చజెప్పి వాళ్ళ నిర్ణయం మార్చుకునేటట్టు చెయ్యడం కష్టమే.

అలాగని వాళ్ళ మాటకి ఒప్పుకోవడమూ శ్రేయస్కరం కాదు. రుక్మిణికి ఈ వ్యవహారం ఏమాత్రం యిష్టం లేదన్న సంగతి స్పష్టం. ఇంటికి ఒక్కా ఆడపిల్ల, తొలిచూలు సంతానం. సంప్రదాయమైన కుటుంబంలో పిల్లని చూసుకుని ముద్దూ ముచ్చటా జరుపుకోవాలని తల్లి కోరుకోవడం తప్పుకాదు. కాని తనకి నచ్చిన వాణ్ణి యెంచుకునే హక్కు పాపకి లేదా? అలా అని పెద్దవాళ్ళకీ, సంప్రదాయానికీ ఎదురు తిరగడం ఎంతవరకు సమంజసం? తగినంత వయసూ, అనుభవమూ, ముందుచూపూ లేకపోవడంవల్ల పాప యిలా తొందరపడుతుందా? మన అనుభవం, మనం మంచి చెడ్డలు నిర్ణయించడం వాళ్ళకి ఎంతవరకు పనికొస్తాయి? తల్లిదండ్రులు పిల్లల బాగుకోరి శాసించాలా, సలహాలివ్వాలా? పిల్లలకి తల్లిదండ్రుల్ని సంతోషపెట్టే బాధ్యత ఎంతవరకు ఉంది? ఇలాంటి ప్రశ్నలెన్నో బుర్రలో ఎక్వేరియంలో చేపల్లా తిరుగుతున్నాయి. దీర్ఘంగా నిట్టూర్చాను.

నా మౌనం చూసి రుక్మిణే మళ్ళీ అంది. "దాని ఇష్టాన్ని మనం ఎప్పుడూ కాదనం. దాని కిష్టంలేని పని బలవంతంగా దానిచేత చేయిస్తే మనకి ఒరిగేదేమిటి? కాని, అది ఒకపని చేస్తున్నప్పుడు కొంచెంముందూ, వెనకా ఆలోచించవద్దూ? కులం కాని కులంలోవాణ్ణి చేసుకోవాల్సినంత అవసరం ఏమొచ్చింది మనకి? ఆపాటి పెళ్ళికొడుకు మనవాళ్ళలో దొరకడూ? నాలుగు రోజులు బస్సులో కలిసి వెళ్ళినంత మాత్రాన అదే ప్రేమ అనీ, అమ్మా నాన్న మాటకంటె ఎక్కువనీ అనుకుంటే ఎలా?.... ఎవడో ఓ అయ్య చేతిలో పెట్టి ఇంకో ఇంటికి పంపించడం ఎలానూ తప్పదు.... కాని వున్న ఒక్క పిల్లా అత్తారింట్లో సవ్యంగా కాపరం చేసుకోవాలని మనకుండదూ?" రుక్మిణి గొంతు రుద్ధమైంది. కూతురిమీద ప్రేమ, కూతురు చెయ్యిదాటి పోతుందేమోనన్న భయం ఇలాంటి పరిస్థితి వచ్చి పడిందేమిట్రా భగవంతుడా అన్న దైన్యం, ఎలాగైనా పిల్ల మనసు కష్టపెట్టకుండా దాని మనసు మార్చాలన్న తాపత్రయం అన్నీ ఆమె గొంతులో ధ్వనించాయి. రుక్మిణి పైట కొంగుతో కళ్ళొత్తుకుంది.

"మధ్యాహ్నం వాళ్ళనోసారి రమ్మని పిలిపించ కూడదూ?" అన్నాన్నేను.

నా వేపోసారి అనుమానంగా చూసి "అలాగే" అంది రుక్మిణి.

అంతసేపూ పాప గదిలోంచి బయటకి

రాలేదు. తను చేసినదాన్ని సమర్థించుకోవడానికి ప్రయత్నించలేదు.

* * *

మధ్యాహ్నం ముసలమ్మా, మనవడూ వచ్చారు. అతడికి పాతికేళ్ళుంటాయి. శ్యామన ఛాయలో నీటుగా వున్నాడు. చూపుల్లో స్థిరత్వం, ముఖం మీద ప్రశాంతమైన చిరునవ్వూ చూసి అతడి గుండె లోతు కొంత అంచనా వెయ్యగలిగాను. నా ఎదురుగా కుర్చీలో ఒద్దికగా కూర్చున్నాడు. ఆ సమయంలో అలా నెర్వస్‌నెస్ లేకుండా కూల్‌గా కూర్చోవడానికి చాలా మనోబలం కావాలి.

ముసిల్దిమాత్రం గచ్చుమీదే స్తంభానికి చేరబడి చతికిలబడింది "ముసిలి ముండని నాకెందుకు బాబూ కురిసీలు" అంటూ. ఆమె పేరు సూరమ్మ అని నాకు గుర్తు. మా చిన్నప్పుడు మా బట్టలు ఈమె అప్పుడే ఉతికేవాడు. అంటే ఈ పెళ్ళి కొడుకు తండ్రి అన్నమాట. తర్వాత మా చదువులకోసం పల్లెటూళ్ళో ఈ ఇల్లు అద్దెకిచ్చేసి పట్నానికి తరలిపోయాం.

సంభాషణ నేనే ప్రారంభించాను. అతడి పేరు సత్యనారాయణ అనీ, స్టేట్ బ్యాంక్‌లో గుమాస్తా అనీ, ఇటువంటి సాధారణ విషయాలు కొన్ని అతడిచేతే చెప్పించి, అప్పుడు నేర్పుగా అసలు విషయంలోకి దించేను.

"చూడు బాబూ, నువ్వూ చదువుకున్నవాడివి. బుద్ధిమంతుడివి. మన సమాజంలో వివాహవ్యవస్థ, దాని కట్టుబాట్లు, విలువలు అన్నీ నేను నీకు వివరించిచెప్పక్కర్లేదు. మనకి కొన్ని ఆచారాలూ, పద్ధతులూ వున్నాయి. ఆ పరిధిలో ప్రవర్తించినంతవరకే మనకి సుఖమూ, శాంతీ. గీత దాటితే అంతా అరాచకం అయిపోతుంది. నా మాటలు నీకు చాదస్తంగా అనిపించవచ్చు. వర్ణాశ్రమ ధర్మాలు ఇంకా నిలబెట్టడానికీ, మీకంటే మేం ఎక్కువ కులం వాళ్ళమనే అహంకారంతోటీ ఈ మాటలు చెప్పడంలేదు. కాని ఈ కులాంతర వివాహాలవల్ల ఏమీ సుఖం లేదు...."

అతడు నా ఆయుధాన్నే నా మీదకి తిరిగి ప్రయోగించాడు. "మీరు పెద్దవారు. మీకు చెప్పేటంతటివాడిని కాను నేను" అంటూ ప్రారంభించాడు. "మీరు చెప్పే ఆ ఆచారాల పరిధి ఎప్పుడూ ఒకేలా ఉండక్కర్లేదు. మనకి అవసరమైనప్పుడు ఆ పరిధిని కొంచెం పెంచుకోవడంలో తప్పులేదనుకుంటాను," అన్నాడు.

"తప్పులేదు. కాని ప్రయోజనం లేనప్పుడు, ప్రమాదకరమని అనిపించి


## రాయలసీమ B. Ed కాలేజి

**14/27 A. కమలా నగర్, అనంతపురం-515 001.**

(అన్నామలై యూనివర్సిటీ కోర్సు)
(ఇది మా కాలేజీ నుండి పోవు 3వ బ్యాచ్)

**1981—82**

కోర్సు : ఒక సంవత్సరం, పోస్టల్/టరల్.
అర్హత : B.A; B.Com; B.Sc; M.A; M.Com; M.Sc.
సెంటర్సు : అనంతపురం, నెల్లూరు.
టీచింగ్ ప్రాక్టీస్ : తెలుగు మీడియం.
ప్రాక్టికల్సు : తెలుగు మీడియం.
వివరములకు 3 రూ॥లు M. O. చేయండి.



## ఈ నెల ఆణిముత్యాలు

ఈ నెల ఆణిముత్యాలు సచిత్ర మాసపత్రిక కథ, కవితల పోటీకి రచయిత(త్రు)ల నుండి రచనలను ఆహ్వానిస్తోంది

| | | కథలు | కవితలు |
|---|---|---|---|
| మొదటి బహుమతి | రు. | 150 | 20 |
| రెండవ బహుమతి | రు. | 100 | 15 |
| మూడవ బహుమతి | రు. | 75 | 10 |

నిబంధనలు :

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
2. కథ ఆరు పేజీలు మించరాదు.
3. మినీకవితలకు ప్రాధాన్యత యివ్వబడును.
4. పోటీకి పంపిన కథలు త్రిప్పి పంపబడవు.
5. కవరుపైన 'ఆగస్టు నెల పోటీకి' అని రాయాలి.
6. బహుమతుల విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.
7. రచనలు : **15-6-81** తేదీలోగా ఎడిటర్,

ఈ నెల ఆణిముత్యాలు, చిత్తూరు నాక్స్.
**చిత్తూరు-517 004 కు పంపాలి.**

నప్పుడూ ఎందుకు మార్పు? నువ్వు మీ కులంలో అమ్మాయిని కాక మా అమ్మాయిని చేసుకోవడంవల్ల ప్రత్యేకంగా సాధించేది యేముంది?"

"నాకు నచ్చిన అమ్మాయిని చేసుకున్నానన్న తృప్తి, సంతోషం. మీరు కులానికి యెందుకంత ప్రాధాన్యత యిస్తారు? నాకు నచ్చిన అమ్మాయిని చేసుకుంటాను. ఆ అమ్మాయి మా కులం అయినా, మరోకులం అయినా నాకు తేడా లేదు."

"కాని మాకు వుంది. పెళ్ళంటే అంత సులువుకాదు" అంది రుక్మిణి - అంతవరకు మౌనంగా మా సంభాషణ వింటున్నదల్లా. కాని వెంటనే వెనక్కి తగ్గి, మళ్ళీ మౌనం వహించింది.

నేను మాట్లాడేను మళ్ళీ. కుర్రాడు ఆవేశపరుడు కాడు, ఆలోచిస్తాడు, అంచేత సామోపాయం చేత సాధించగలనని నాకు నమ్మకం కుదిరింది. "పెళ్ళి చేసుకున్నారే అనుకో. మర్నాటి నుంచి ఎన్ని ఇబ్బందులు పడాలి! అలాంటి పెళ్ళిళ్ళని ఆమోదించేంతగా మన సమాజం మారలేదు. రేపు అమ్మాయి అత్తవారింటికి వెళ్తే అక్కడి ఆచార వ్యవహారాలు, భోజనాల దగ్గర్నుంచి అంతా మార్పే. ఇక పండగలూ, పబ్బాలూ వస్తాయి. పురుళ్ళు, పుణ్యాలూ వస్తాయి. అడుగడుగునా మీరు పశ్చాత్తాపపడవలసిన అవసరం వస్తుంది."

"రాదు. మీరు చెప్పిన యిబ్బందులన్నీ కలగడం సహజమే. కాని వాటిని తట్టుకునే మనోబలంమాకుందని మా నమ్మకం. అంచేత మేం యెప్పటికీ పశ్చాత్తాపపడం" అన్నాడు సత్యనారాయణ స్థిరంగా.

"మనోబలం వుండడం మంచిదేనయ్యా, కాని, కోరి కష్టాల్ని ఆహ్వానించడం వివేకమేనా? పాము యెదురైతే భయపడకుండా నేర్పుగా తప్పించుకోవడాన్ని ధైర్యం అంటాంగాని పాంపుట్టలో చెయ్యిపెట్టడాన్ని ధైర్యం అంటామా? చక్కని రాజమార్గం వుండగా ముళ్ళదారిని నడుస్తానంటావేం, నీకు మనోబలం వుందికదా అని!" అన్నాను.

సత్యనారాయణ గంభీరంగా అన్నాడు. "నిజమే. ముళ్ళదారే కాని తప్పదు. రైలుపట్టాలు నేలమీద వెయ్యడంకన్న నదికడ్డంగా వెయ్యడం కష్టమే. కాని అవసరంవస్తే కష్టమని మానేస్తామా?"

"నాకిక్కడ అంత అవసరమేమీ కనిపించడం లేదు" అన్నాను నేను.

"మీరలా అంటే నేనేం చెప్పలేను. మా అవసరాన్ని మీరు సానుభూతితో అర్థం చేసుకోవడం లేదన్నమాట" అన్నాడు అతను.

కొంచెం సేపాగి, "మేం ఈ పెళ్ళికి ఒప్పుకోకపోతే ఏం చేస్తావ్?" అన్నాను హాస్యంగా అంటున్నట్టు.

"ఒప్పుకునే దాకా నచ్చచెప్తాం."

"ఎప్పటికీ ఒప్పుకోకపోతే?"


"ఈ మాట వాడుతున్నందుకు క్షమించండి- మీరంత 'మూర్ఖంగా' ప్రవర్తిస్తారనుకోను" అన్నాడతను నావంకే నిశ్చలంగా చూస్తూ.

ఆ మాటకి నేను కొంచెం ఇబ్బందిపడిన మాట నిజం. ఓ క్షణం ఆగి, "సపోజ్ అనుకోకుండా హఠాత్తుగా అమ్మాయికి ఇంకెవరితోనో పెళ్ళయిపోతుందనుకో నీకు తెలియకుండా.... అప్పుడేం చేస్తావ్?" అనడిగాను. అతడిని అన్నివైపులనుంచీ ఎదుర్కోవాలని నా ప్రయత్నం.

"కొన్నాళ్ళు బాధపడి, తర్వాత మరిచిపోతాను. ఇంకెవరినో పెళ్ళిచేసుకుంటాను" అన్నాడు.

దొరికాడు. "మరదేం ప్రేమ?" అన్నాన్నేను.

సత్యనారాయణ నావేపుచూసి నిర్లిప్తంగా నవ్వాడు. "నేను ప్రాక్టికల్‌గా ఆలోచించే మనిషిని. అవకాశం వున్నంతవరకు ప్రేమించి పెళ్ళి చేసుకుని సుఖపడదామనే నా ప్రయత్నం. లేకపోతే ఏడుస్తూ కూచోను. ఆత్మహత్య చేసుకుంటేనో, దేవదాసులా అయిపోతేనో తప్ప ప్రేమ గొప్పదికాదా?.... అదేం ప్రేమ అని కదూ అడిగారు? అదే ప్రేమ. మొగ్గతొడుగుతున్న ప్రేమని పుష్పించి, ఫలింపజేసుకోవాలనీ ఆశపడుతున్నవాళ్ళం మేం. దాన్ని మొగ్గలోనే తుంచేసి



చేతనైతే ఆశలన్నీ పండించుకోమంటున్నారు మీరు. ఇది భావ్యం కాదు. నీరు పొయ్యకుండా, ఎరువు వెయ్యకుండా ఏ మొక్కా ఎదగదు."

నేను కుర్చీలో వెనక్కివాలి కళ్ళు మూసుకుని కొంతసేపు ఆలోచించాను. తర్వాత కళ్ళు తెరిచి, "సరే, నా నిర్ణయం చెప్తాను. అది విని నీకు ఇష్టమో, కాదో చెప్పు" అన్నాను. అదేమిటోనని రుక్మిణి నావైపు ఆందోళనగా చూస్తూంది. అంత ఆతృతగానూ పాప పక్కగది లోంచి వింటూందని నాకు తెలుసు.

"ఇక్కడి నుంచి మా పాపని తీసుకెళ్ళి మా ఊళ్ళో కాలేజీలో జాయిన్ చేస్తాను. దాని బియ్యే అయితేగాని పెళ్ళిచెయ్యం. అప్పటికి మా తమ్ముడు కూడా స్టేట్స్ నుంచి తిరిగొస్తాడు. ఈమధ్య కాలంలో మీరిద్దరూ కలుసుకోరు, ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరగవు. అప్పటికింకా ఈ ప్రేమ మీలో ఇలాగే నిలిచివుంటే, మీ నిర్ణయం అలాగే చెక్కుచెదరకుండా ఉంటే, మాకేం అభ్యంతరంలేదు. మీపెళ్ళి నేను దగ్గరుండి జరిపిస్తాను" అన్నాను స్థిరంగా.

సత్యనారాయణ నావేపు నిశితంగా చూశాడు. "ఈలోగా రెండేళ్ళలో...."

"అమ్మాయి పెళ్ళిచెయ్యం అని హామీ ఇస్తున్నానుగా" అని, ముసలమ్మ వైపు తిరిగి "ఏం సూరమ్మా, నా మాట న్యాయమేనా, కాదా?" అన్నాను. ఇంతసేపూ యెవరు మాట్లాడితే వాళ్ళవైపు చూడడమే గాని ఆమె నోరు విప్పలేదు.

నేను తనని పేరుపెట్టి పిలవడంతో సూరమ్మ ముఖం వెలిగింది. "బాబుగోరికి నా పేరింకా ఎరికేవున్నాది.... బాబూ, నన్నేటడుగుతారు? పెద్దోలతోటిమనకెందుకురా, సమాన వియ్యం సమాన కయ్యం ఉండాలని సెప్పేను బాబూ. ఇనిపించుకున్నాడు గాడు. మీరందరు సదూకున్నోలు. మీరెలగ సెప్తె అదే నాయం" అంది.

"నాక్కొంచెం ఆలోచించుకోవడానికి వ్యవధి ఇవ్వండి. నేనూ, జయా కలిసి ఆలోచించుకుని మీకు ఉత్తరం రాస్తాం. ఏమీ అనుకోరుకదూ?" అన్నాడు సత్యనారాయణ.

"ఇందులో అనుకోడానికేముంది! సమస్యలన్నీ పరిష్కరించుకుని సుఖపడగలం అనుకుంటే, అంత ఆత్మవిశ్వాసం వుంటే.... మంచిదే" అన్నాను నేను.

"ప్రేమకన్న బలమైన దింకేదీ లేదని నా విశ్వాసం" అన్నాడు సత్యనారాయణ ధీమాగా.

"మంచిదే" అన్నాను నేను.

వాళ్ళు వెళ్ళిపోయారు.

రుక్మిణి మొహంలో అసంతృప్తి కనిపించింది. ప్రస్తుతానికి సమస్య తప్పినా, పూర్తిగా పరిష్కరించబడలేదు కదా, రెండేళ్ళతర్వాత మళ్ళీ తలయెత్తుతుందికదా అన్న అసంతృప్తి అది.

"ఇద్దరూ మొండివాళ్ళే. రెండేళ్ళలో మరిచిపోతారా?" అంది ఆందోళనగా.

"మరిచిపోకపోతే మరీ మంచిది. మనకైనా ఒక్క కులంతప్ప ఇంకేం అభ్యంతరం లేదుకదా! వాళ్ళిద్దరూ ఒకర్నొకరు మరీ అంతగా కావాలనుకుంటే ఆ అడ్డు కూడా వుండదు. ప్రేమవివాహాలు విఫలమౌతున్నాయంటే ప్రేమ ఓడిపోతూందని కాదు. లోపంఆప్రేమికుల్లోఉందన్నమాట. నిజమైన ప్రేమని కులమేకాదు. దేవుడు కూడా ఆపలేడు" అన్నాను నేను.

రుక్మిణి నా వైపు అయోమయంగా చూస్తూ నిలబడిపోయింది.

* * *

మర్నాడు ఆదివారమే అయినాఉదయం తొమ్మిది గంటల బండికే బయల్దేరిపోయాను నేను- రుక్మిణి వుండిపోమంటున్నా. కళ్ళ ఎదురుగా రుక్మిణీ, పాప తిరుగుతుంటారు. వాళ్ళతో ఇంక ఈ విషయం మాట్లాడాలనిపించలేదు. ఇది తప్ప ఇంకేదీ మాట్లాడాలనీ అనిపించలేదు. బయలుదేరిపోయాను.

టికెట్ కొనుక్కుని ప్లాట్‌ఫాం మీద కెళ్ళేసరికి ట్రెయిన్ వచ్చి సిద్ధంగావుంది. రష్ ఎక్కువగా వుండడంతో గుమ్మం దగ్గరే నిలబడాల్సివచ్చింది. తలతిప్పి చూస్తే గేట్లోంచి సూరమ్మ ప్లాట్‌ఫారం మీదకివస్తూ కనిపించింది. చేతిలో రెండు బత్తాయి పళ్ళు వున్నాయి.

అవిరెండూ నా చేతిలో పెట్టింది. "బాబూ, శానాళ్ళయింది నిన్నుసూసి. సిన్నప్పుడు యింతుండోడివి. నీకు తెల్దు, మీయమ్మగారు నన్ను శాన అబిమానంగ సూసేవోరు. నువ్వు పుట్టినపుడు రోజూ నీకు కాపు, నీల్లపోత నేనే సేసేదాన్ని. మీయమ్మగారికి ఎంటనే పాలు పడనేదు. అందుకని మూణ్నెల్లు వొచ్చేదాకా నీకు నేనే పాలు కుడిపేదాన్ని. తరవాత నిన్నెత్తుకుని తిప్పేదాన్ని. ఆ మమకారం వొదులుకోలేక నిన్ను సూద్దావనొచ్చి ఈ పల్లు తెచ్చేను. ముసిలిముండని. అబిమానం మీద ఇస్తన్నాను వద్దనకు బాబూ...."

రైలు కూతవేసి బయలుదేరింది. సూరమ్మ ఇంకా ఏదో అంటూనే వెనక్కి తగ్గింది.

నాకెందుకో హఠాత్తుగా నీరసంగా, కాళ్ళు తేలిపోతున్నట్టుగా వుంది. వాష్ బేసిన్ పైన బిగించి వున్న అద్దంలో నా ముఖం తెల్లగా పాలిపోయినట్టు కనిపించింది. నా మొహంలో రక్తం లేదా? నా ఒంట్లో ప్రవహిస్తున్నది తెల్లటి సూరమ్మ పాలేనా?

నాకు గొంతెండినట్లనిపించింది. చేతిలో బత్తాయి పండు కొరికి రక్తం తాగాలనిపించింది.


తృప్తి తృప్తికి తగ్గ ఆనందం
అంబీస్ ఊరగాయలతో

రుచి చూడండి
ఇడ్లీ దోసెలతో
పూరీ చపాతీలతో

బ్రెడ్‌సాండ్ విచ్‌తో
మీ ఇష్టమైనదాంతో

16కు పైబడ్డ ఎన్నెన్నో రుచికరమైన రకాలు


అంబీస్ రుచికరమైన
ఊరగాయలు
అమ్మ అనుభవంతో

Ambi's
3869
FPO

తయారుచేయువారు:
అంబీస్ పికల్స్ & కాండిమెంట్స్ ఆఫ్ ఇండియా

ఎగుమతిదారులు:
వెస్టర్న్ ఎక్స్‌పోర్ట్సు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
19, నీలకంఠ మెహతా స్ట్రీటు
టి. నగరు, మద్రాసు-17, ఫోను: 447355

APRC